


సముద్రం మీద నుంచి వచ్చే చల్లగాలిని హాయిగా అనుభవిస్తూ, ఇసుకలో చేతులు వెనక్కి ఆన్చుకుని కూర్చున్న దీప, సముద్రుడు చేసే అల్లరిని పరవశంగా చూస్తున్నది. జీవితంలో సంభవించే ఒడిదుడుకులను తట్టుకునే శక్తిలేక, ఆవేశంతో జీవితం నుండి పారిపోయే పిరికివాళ్ళలా అంతెత్తున లేచిన కెరటాలు ఒడ్డును దాటుకుని ప్రవహించి, ఎంతదూరం పోయినా భూమి గుండ్రముగా వుండును అన్నట్టు తమలో వున్న అశాంతి నుంచి తప్పించుకోలేక తిరిగివచ్చిన వాళ్ళల్లా మళ్ళీ సముద్రంలోనే కలిసిపోతున్నాయి.

ఆలోచిస్తే జీవితానికి సముద్రానికి ఎంతో పోలిక వుంది. అందుకనే కష్టాలను భవసాగర మన్నారు. ప్రశాంతంగా వున్నప్పుడు ఎన్నో అందాలతో కనువిందుచేసే సముద్రం తుఫాను సమయంలో ప్రళయంగా మారి భయంకర విధ్వంసం చేస్తుంది. మనసు కుదురుగా వున్నప్పుడు జీవితం ఎంతో అందంగా కనిపిస్తుంది. కమనీయరాగాలు ఆలాపిస్తుంది. తట్టుకోలేని కష్టాలు ఎదురైతే జీవితం తుఫాను నాటి సముద్రంలా మనిషిని తరిమి తరిమి కొడుతుంది.

క్రమంగా చీకటితెరలు అవరించుకోవడంతో ఆలోచనలకు ఫుల్‌స్టాప్ పెట్టి, ఇంక వెళ్ళాలని లేవబోతున్న దీపదృష్టి ఒకచోట కేంద్రీకృత మయింది. చున్నీని లేచి వడివడిగా పరిగెడుతున్నట్టే నడుస్తూ, కనుచూపు మేర గమ్యం దూరంలో సముద్రంలోకి వెడుతున్న ఒక ఆకారాన్ని బలంగా పట్టుకుని ఇవతలకు లాగింది. ఆవ్యక్తి పెనుగులాడసాగింది. పట్టువదలక "నువ్వు మళ్ళా గోలచేస్తే, అందరినీ కేకలు వేసి పిలుస్తాను. నిన్ను ఎలాగు చావనీయరు. పైగా ఆత్మహత్యా ప్రయత్నం క్రింద నిన్ను జైల్లో పెడతారు. కనుక మర్యాదగా నాతోరా" అంది బెదిరిస్తూ దీప.

చేసేది లేక ఆ వ్యక్తి దీపను అనుసరించింది.

బయట పార్క్ చేయబడిన కారు దగ్గరకు వెళ్ళి ఫ్రంటుడోరు తెరిచి, ఆమె కూర్చోగానే తలుపువేసి, తను ఇటుతిరిగి వచ్చి స్టీరింగు ముందు కూర్చుని స్టార్టు చేసింది.

కారు వెళ్ళి ఒక బంగళా ముందు ఆగింది. హారను విని నౌకరు గేటు తెరిచాడు. కారు లోపలకు పోనిచ్చి పోర్టికోవద్ద ఆపి తనుదిగి అటువైపు తలుపు తెరిచింది. ఆమె దిగి మౌనంగా దీపను అనుసరించింది.

* * *

దీప లోపలకు తీసుకువెళ్ళి ఆమెకు బాత్ రూమ్ చూపించి, "వెళ్ళి స్నానంచేయి ఫ్రెష్‌గా వుంటుంది" అంటూ, తన చీర జాకెట్టు తెచ్చి ఇచ్చింది. తను మరో ఎటాచ్డ్ బాతురూమ్‌లోకి వెళ్ళి స్నానం చేసివచ్చి, తను సాయంకాలం చేసిన వంట తర్వాత వేరుగా తీసి, మిగిలినది డైనింగు టేబుల్ మీద రెండు కంచాలలో వడ్డించి, ఆమెను భోజనానికి పిలిచింది.

"వద్దు. నాకు ఆకలిగా లేదు" అన్నదామె

దీపంలాంటి దీపకు ఇంత అన్యాయం చేసాడా భగవంతుడు ? అంత అందమయిన జంటకు పుట్టిన పిల్లలా ఈ పిల్లలు ? పిల్లలను చూస్తున్న కొలది నిర్మలకు కంట్లో నీరూరుతున్నది. మానసికంగా ఎదుగుదలలేక, పెద్దతలలతో వృద్ధంగా మాటారాకా, స్థిరంగా చూపు నిలవలేకవున్నారు.

"అలాకాదు భోజనం వద్దనకూడదు. కొద్దిగా తిందువుగాని, నాకు కంపెనీ ఇద్దువురా" అంది దీప మృదువుగా.

దీప మాటల్లోని మృదుత్వానికో, మరెందుకో ఆమె మాట్లాడకుండా వెళ్ళి భోజనం చేసింది.

తరువాత ఇద్దరూ వచ్చి గదిలో కూర్చున్నారు.

అప్పుడు పరిశీలనగా చూచింది దీప, ఆమెకు 20 సం॥ లు వుంటాయి. చామనఛాయ అయినా కను ముక్కుతీరు అందంగా వున్నాయి. ముఖంలో పసితనం కనపడుతోంది. పెద్ద అందగత్తె కాకపోయినా చూడగానే ఆకర్షించే గ్రేస్ ఆమెలో వుంది ఇంతచిన్న వయసులో ఈమెకు ఏమి బాధలున్నాయో ఆత్మహత్యకు తలపడింది అనుకుంటూ....

"ఇప్పుడు చెప్పమ్మా! ఎందుకు నీవు ఆత్మహత్య చేసుకోవాలనుకున్నావు?" అంది దీప. ఆమె పేరు నిర్మల అని తెలుసుకుంది.

దీప మొఖంలోనికి చూచి తలవంచుకుంటూ అంది "జీవితం మీద విరక్తి కలిగి"

దీప పెదవులమీద సన్నని నవ్వు కదలాడింది. విరక్తి. ఎవరిని కదిలించినా అదే మాట.

"ఇంత చిన్న వయసులో నీకు విరక్తి కలగటానికి కారణం ఏమిటి? ఆత్మహత్య పాపం అని తెలియదా?

దీప పెదవుల మీద నవ్వు చూచిన నిర్మల రోషంగా "అవును అన్ని విధాలా అదృష్టవంతులకు విరక్తి అంటే ఏమిటో తెలియదు. ఇతరుల కష్టాలు అర్థం కావు. పైగా చావనీయకుండా అడ్డుపడి ఏదో గొప్పపని చేసినట్లు పోజు పెడతారు" అంది.

ఆమె మాటలకు ఏ మాత్రం కదిలిపోకుండా అదే చిరునవ్వుతో అంది దీప "నాకే కష్టాలంటే ఏమిటో ఇప్పుడు అర్థం చేసు



ఉంటాను. నేను అక్కలాంటి దాన్ని. నీ బాధ ఏమిటో చెప్పు" అంది లాలనగా దీప.

ఆ లాలనకు కరిగిపోయిన నిర్మల అంతా గుర్తుకు వచ్చి ఒక్కసారిగా బావురుమంది ముఖాన్ని చేతులలో కప్పుకుంటూ.

ఆమె మనసులోని బాధంతా కరిగిపోయే దాకా ఏడవనిచ్చిన దీప మళ్ళీ అడిగింది.

కళ్ళు తుడుచుకుంటూ. నిర్మల చెప్పిన మాటల్లోని సారాంశం ఇది.

ఆమె సామాన్య కుటుంబంలో పుట్టింది. తల్లి తండ్రులు ఎంతో ప్రయాసపడి ఆమెకు పెళ్ళి చేసి తమ బాధ్యత తీర్చుకున్నారు. ఆ తర్వాతే నిర్మలకు కష్టాలు ప్రారంభమయ్యాయి. పెళ్ళయిన నాటినుండి అత్తకు తనకు అసలు పడటంలేదు. తను ఎంత

పరిపెట్టుకోవాలని చూచినా అత్త తనను బ్రతకనీయటం లేదు. ఒక బిడ్డ పుట్టిన తరువాత ఆమె భర్త పోయాడు. అప్పటి నుండి ఆ బిడ్డను అల్లారు ముద్దుగా పెంచి పెద్ద చేసింది. లోక ధర్మంగా తన కొడుక్కి పెళ్లి చేసింది. పెళ్ళయిన తరువాత తన కొడుకు ఎక్కడ పెళ్ళాం మాట వింటాడో అనే భయం చేత అనుక్షణం వాళ్ళనొక కంట కనిపెడుతూ, నిర్మల మీద లేనిపోని చాడీలు చెప్పుతూ, కొడుకు చేత కొట్టించేది. చిన్నప్పటి నుండి తల్లి కొంగు పట్టుకునే పెరిగిన నిర్మల భర్త తల్లిమాటకు ఎదురు చెప్పడు. తల్లిని వెనకేసుకువచ్చి నిర్మలను తిట్టటం కొట్టడం చేసేవాడు. మరి ఈ రోజు ప్రాణం విసిగిపోయింది.

అత్త తనను నిష్కారణంగా తిడుతుంటే సహించలేక ఎదురు తిరిగింది. ఫలితంగా భర్త తనను చితక బాదాడు. ఇక సహించలేక, దెబ్బల బాధ భరించలేక వాళ్ళిద్దరు లేని సమయం చూచి బయటకు వచ్చేసింది.


ఎక్కడకు వెళ్ళాలి? ఏం చేయాలి? అనే ప్రశ్నలు ఎదురయ్యాయి నిర్మలకు. అసలే అంతంత మాత్రంగా వున్న తల్లి తండ్రుల దగ్గరకు వెళ్ళి వాళ్ళని బాధ పెట్టడం సమంజసం అనిపించలేదు. ఒక ప్రక్క దెబ్బలు బాధ పెడుతుంటే ఆలోచించే ఓపిక లేని నిర్మల ఒక విధమయిన ఆవేశంతో ఈ బ్రతుకుకన్నా చావే నయం అని నిర్ణయించుకుని, బీచికి వచ్చి కూర్చుంది. చీకటి పడు

తుండగా ఎవరూ చూడరు అనుకుని, సముద్రంలో కలిసిపోవాలని చేసిన ప్రయత్నం దీపవల్ల విఫలమయింది అని చెప్పుతూ, తన వీపు మీద వాతలను దీపకు చూపించింది. అది చూచిన దీప మనసు బాధపడింది.

"నిర్మలా! బాధకు పరిష్కారం చావు కాదు. ఇంతకన్నా ఎన్నో రెట్లు బాధలు పడిన వారున్నారు కాని అందరూ నీలా చచ్చిపోవాలనుకోవటం లేదు. ఎంత చిక్కు సమస్యకయినా జవాబు వుంటుంది. నీ ప్రవర్తనలో కూడ ఏమైనా లోపం వుందేమో బేరీజు వేసి చూచుకుని, వాళ్ళకనుగుణంగా మారి చూడడం ఒక పద్ధతి. నా ప్రవర్తనలో లోపం లేదు అన్న ఆత్మ విశ్వాసం నీకు కలిగిననాడు, ఇంక ఎన్నటికీ మారని వాళ్ళ నుండి విడి పడి, పుట్టింటి వారి అండతో వాళ్ళకు భారం కాకుండా నీ బ్రతుకు నీవు బ్రతకగలిగే మార్గాన్ని అన్వేషించాలి. ఏదో మార్గం వుండకపోదు. అంతేకాని జీవితాన్ని అంతం చేసుకోకూడదు. ఆవేశంతో అటువంటి నిర్ణయం చేసుకుని, ఏదో పిచ్చిపని చేసి, అది విఫలమైతే ఆ క్షణం దాటిన తరువాత తాము చేయబోయే పని ఎంత దారుణమైందో తలచుకుంటే గుండె గుభేలు మంటుంది. నా స్నేహితురాలొకామె ఆవేశంతో తన జీవితాన్ని దారుణంగా నాశనం చేసుకుంది. నా కళ్ళకు కట్టినట్లు ఆ దృశ్యం ఇంకా మనోఫలకం నుండి చెదిరిపోలేదు.

"భర్త మీద కోపం వచ్చి ఆవేశంతో, తన

శేఖరు — మల్లిక్





## కోడి ?

ఆ రోజు ఉదయమే శివరావు ఇంటి కొచ్చాడు రామారావు.

"మంచానికి కోడిపుంజుని కట్టుకున్నావేమిటి?" ఆశ్చర్యంగా అడిగాడు రామారావు.

"అలారం టైమ్ పీస్ చెడిపోయిందోయ్ ... అందుకనీ...." చెప్పాడు శివరావు.

—వై. దేవీ విజయకృష (యాజలి)

పిల్లల విషయం కూడ ఆలోచించక కిరసనాయిలు ఒంటి మీద పోసుకుని అంటించుకున్న నా స్నేహితురాలిని సగం కాలిన శరీరంతో హాస్పిటల్‌కు తీసుకు వెళ్ళారు.

"అప్పుడు తన పిల్లలు జ్ఞాపకం వచ్చి గోడ గోడున ఏడుస్తూ, నాకు బ్రతకాలని వుంది. "డాక్టర్" నాకు బతకాలని వుంది అని అరుస్తూ, చనిపోయింది నా స్నేహితురాలు" అంటూ చెమ్మగిలిన కనులతో దీప నిర్మలతో కూడ కళ్లు తుడుచుకుంది.

ఇంతలో కాలింగ్ బెల్ మ్రోగింది. రెండు రోజుల క్రితం కేంపుకి వెళ్ళిన శ్రీవారు ఈ రోజు వస్తారని తెలుసు కనుక, వచ్చింది శ్రీవారే ననుకుంటూ "నిర్మలా! ఇంక పడుకో. ఈ గదిలోనే నీ ప్రక్క ఏర్పాటు చేశాను. రేపు నిన్ను ఒక చోటుకి తీసుకు వెళ్తాను. ఆ తరువాత నీవేం చేయదలచుకున్నదీ, నీ ఇష్ట ప్రకారం చేద్దువుగాని" అంటూ, ఆ గదిలోంచి బయటకు వెళ్ళిపోయింది దీప.

తన ప్రమేయం లేకుండానే ఇంతవరకు జరిగినదంతా తలచుకుంటే ఎంతో ఆశ్చర్యంగా వుంది నిర్మలకు. "ఈ దీప ఎవరు? ఎందుకు తనను చావనీయకుండా అడ్డుపడింది? ఆమె అడ్డుపడకుంటే ఈసరికి మరో లోకంలో వుండును కదా. తన శరీరం ఏ రెండు మూడు రోజులకో ఎక్కడో తేలుతుంది. అప్పుడు ఎవరయినా చూపే తీస్తారు లేదా ఏ జలచరాలకో ఆహారమై పోతుంది" అలా అనుకోగానే ఒళ్ళు జలదరించింది నిర్మలకు.

"అంతలోనే అత్త, భర్త జ్ఞాపకం



### నాకు ఇద్దరు

విమల. విశ్వం విడాకులకోసం కోర్టు కెళ్ళారు. వాళ్ళకి ముగ్గురు పిలలు.

నాకు ఇద్దరు కావాలంటే నాకుఇద్దరు కావాలని మళ్ళీ తగవుపడారు కోర్టులో.

జడ్జీగారికేం తోచలేదు. ఇలా తీర్పు చెప్పాడు. 'ప్రస్తుతానికి ఇంటి కెళ్ళండి. ఓ సంవత్సరం పోయాక రండి.'

—ఎ. రజనీ శకుంతల (విశాఖపట్నం)

వచ్చారు ఈ పాటికి తను ఎవరితోనో లేచి పోయిందని అందరికీ చాటుతుంటె అత్త. భర్త వెర్రి ముఖం వేసుకుని అత్త అన్నదాని కల్లా గంగిరెద్దులా తలూపుతాడు. నెల తిరిగే సరికల్లా తన భర్తకు మరో సంబంధం చూచి చేయగల దిట్ట తన అత్త. తను ఎన్నో విధాలుగా భర్తను మార్చాలని చూసింది. అత్తతో ఎంతో సర్దుకుపోవాలని అనుకుంది. కాని తనంటే అత్తకు ఎందుకు అంత ద్వేషమో అర్థంకాదు". ఆ దెబ్బలు, బాధలు తలచుకోగానె దుఃఖం వచ్చింది నిర్మలకు

'తన జీవితం ఏం కానున్నది. ఆమెను చూస్తే ఎంతో మంచిదానిలా కనిపిస్తుంది. పవిత్రభావం కలుగుతుంది. కాని కష్టాలంటే ఏమిటో తెలియనిదానిలా వుంది. అంతటి శ్రీమంతురాలు ఆమెకు నా బాధ ఏం అర్థం అవుతుంది. రేపు ఎక్కడికో తీసుకువెళతాను అంది. ఎక్కడికి? నా జీవితం ఏ మలుపు తిరగనున్నది' అనుకుంటూ, దుఃఖిస్తూ మంచంపై వాలింది నిర్మల.

* * *

రాణీ చంద్రమణిదేవి హాస్పిటల్లో ఆ పిల్లలను చూచిన నిర్మల ఇంకా నమ్మకలేకపోతున్నది. దీపంలాంటి దీపకు ఇంత అన్యాయం చేసాడా భగవంతుడు? అంత అందమయిన ఇంటకు పుట్టిన పిల్లలా ఈ పిల్లలు? పిల్లలను చూస్తున్నకొలది నిర్మలకు కంటో నీరూరుతున్నది. మానసికంగా ఎదుగుదలలేక, పెద్ద తలలతో స్పష్టంగా మాటరాక, ఒకచోట స్థిరంగా చూపు నిలపలేక వెర్రిగా చూస్తున్న దీప పిల్లల్లాగే మరికొంతమంది వున్నారక్కడ. వాళ్ళందరిని అక్కడి డాక్టర్లు ట్రీట్ చేస్తున్నారు.

తను ఎంత తప్పుగా తలపోసింది. ఆమెకు బాధలే లేవనుకుంది. కష్టాలంటే మీలాంటి వారికేం తెలుసు అని హేళన చేసింది. ఇంత బాధ తన మనసులో వున్నా ఎంత నవ్వుతూ బ్రతుకగలుగుతుంది. డబ్బు వున్నంతమాత్రాన బాధలే వుండవనుకుంది. ఇలా ఆలోచిస్తున్న నిర్మలను చూచి దీప—

"నిర్మలా ఇంకా నమ్మకలేకపోతున్నావు కదూ స్త్రీ ప్రాణాధికంగా ఎవర్ని ఎక్కువగా ప్రేమిస్తుంది? తల్లి, తండ్రి, భర్త ఈ ముగ్గురికన్నా కూడా తను కన్న సంతానానికే ఎక్కువ ప్రేమను పంచిపెడుతుంది. అది సృష్టి రహస్యం. అలాంటప్పుడు పిల్లలు ఏదో ఒక లోపంతో బాధపడుతుంటే ఆ తల్లి హృదయం ఎంత క్షోభిస్తుంది? ఎవరు ఆ తల్లి బాధను అర్థం చేసుకోగలరు? అర్థం చేసుకున్నా చేయగలిగింది కూడ ఏమీలేదు కదా లోకంలో ఎవరూ పూర్తిగా సుఖం అనుభవించలేరు. అందరు ఏదో ఒక రకంగా బాధపడవలసినదే. అది సృష్టి వైచిత్ర్యం. కాని అంతమాత్రంచేత బాధపడుతూ కూర్చుని చేయగలిగింది కూడ ఏమీ లేదు.

"బ్రిటన్, అమెరికావంటి దేశాలలో మానసికంగా ఎదగని పిల్లలకు చికిత్స చేయడానికి ఆధునిక పద్ధతులు కనిపెట్టారు. ఆ దేశాలలో అనుసరిస్తున్న కొన్ని పద్ధతులద్వారా ఈ హాస్పిటల్లో చికిత్స చేస్తున్నారు. జర్మనీలోని 'లెబెన్ షిల్ఫ్' సంస్థ మాదిరిగా ఇక్కడ కూడ ఒక సంస్థ నెలకొల్పాలని ఇక్కడ మానసిక ఎదుగుదలలేని పిల్లలకు సేవచేస్తున్న వారు ఆలోచిస్తున్నారు. దానికి ప్రముఖుల సహాయ సహకారాలు కావాలి. నేనుకూడ మావారి ప్రోత్సాహంతో మాకున్నది ఈ సంస్థకు ఖర్చుపెట్టాలని ఆలోచిస్తున్నాను.

"మేమంటే తల్లితండ్రులంకాబట్టి దీనికి చేయూతనివ్వడంలో మా స్వార్థం వుందనుకో వచ్చు ఈ హాస్పిటల్‌వారు ఏ బాంధవ్యంతో ఇటువంటివి నెలకొల్పుతున్నారు? రక్త సంబంధంలేక మానవతా దృష్టితో, అందరిపైనా సమభావం కలిగి ఇటువంటి కృషి చేస్తున్నవారందరికి, మదర్ థెరెసావంటి సేవాభావం కలిగినవారందరికి మనం నీరాజనాలు అర్పించాలి.

"ఇదంతా ఎందుకు చెబుతున్నానంటే, నీవు చనిపోవాలనుకోవడం ఎంత సిగ్గుపడవలసిన విషయమో ఇప్పటికయినా నీకు అర్థం

కథకోసం —మల్లిక్




# ఒకసారి ఏమయిందంటే....

## కాపీ చెయ్యడం తేలిక కాదు!

1950వ సంవత్సరం- నేను ఎలమంచిలి బోర్డ్ హైస్కూల్లో ఫోర్త్‌ఫారం చదివే రోజులు అప్పుడే హిందీ భాష నేర్పడానికి ప్రాధాన్యం యివ్వబడుతోంది స్కూల్లో

నేను ప్రాథమిక పరీక్ష కటడానికి ప్రిపేర్ అవుతున్నాను కాబట్టి నాకంత కష్టమనిపించేది కాదు కాసులు ఫాలో అవడానికి చాలా మంది విద్యార్థులకి ప్రాణసంకటంగా వుండేది.




మాకు హిందీ చెప్పే మాసారు మంచివారేకాని ముక్కోపి. పైగా క్వార్టర్లీ పరీక్షల్లో హిందీ ఒక సబ్జక్ట్ చాలా మంది భయంవేసి పరీక్ష వాయడం మానేసారు.

హాఫ్‌యియర్లీ పరీక్షల్లో కాని ఎవరైనా హిందీలో ప్యాస్‌కాకపోతే ఫైనల్ పరీక్షలో మిగిలిన పేపర్లలో ప్యాసైనా ఫిఫ్త్‌ఫారంకి ప్రమోషన్ చెయ్యరని హిందీ మాస్టారు అనడంతో అందరికీ భయం పట్టుకుంది. మాస్టారు మాత్రం 'మీరేమీ భయపడకండి. చాలాచిన్న ప్రశ్నలు, సులువైన ప్రశ్నలు అడుగుతాను అలాగని అశ్రద్ధచెయ్యకుండా జాగ్రత్తగా నేర్చుకోండి అని చెప్పడంతో అందరికి కాస్త ధైర్యం వచ్చింది.

నా మిత్రుడు సత్యంకి ఎంత ప్రయత్నించినా హిందీ బాష రాలేదు. అయితే సత్యం డ్రాయింగ్‌లో ప్రావీణ్యుడు. హిందీ లిపి చూసి మక్కీ మక్కీ గాసేయగలడు, చదవడంరాదు సరికదా అర్థం అసలే తెలీదు. హిందీ పరీక్షనాడు నా దగ్గరకివచ్చి 'ఒరే నీ వెనకాలనే కూర్చుంటాను. నీ ఆన్సర్ పేపరు చూపించవా మక్కీకి మక్కీ కాపీ చేసేస్తాను' అన్నాడు. నాకు గుండె దడ ప్రారంభమయింది.

పరీక్షలయ్యాయి. హిందీ పరీక్ష వ్రాసిన తరువాత సత్యం 'ఒరే! నీకు ఎన్ని మార్కులు వస్తే, నాకు అన్నీ రావాలి–సమాధానాలు కరక్టుగా వ్రాసావుకదా' అన్నప్పుడు నాకు ఏడుపొచ్చింది.

కొన్నిరోజుల తరువాత హిందీక్లాసులో మాస్టారు ఆన్సర్ పేపర్లుతెచ్చి పేరుపేరునా పిలిచి యిచ్చారు. నాకు ఎనభై మార్కులు వచ్చేయి. పేపరు తీసుకున్న సత్యం మొహంవాడిపోయింది. నాకు ముందు జాలివేసింది. తరువాత భయంవేసింది. మాస్టారు సత్యాని పిలిచి 'చూడు సత్యం కాపీ చెయ్యడం అంత సులువుకాదు. ఏం పొరపాటు చేసావో చూసుకో' అన్నారు. వాడికి అర్థంకాలేదు.

సాయంత్రం వాడి పేపరు చూసి నవ్వాలో, ఏడవాలో తెలీలేదు నాకు. ప్రశ్న పత్రంలో ఒక ప్రశ్న "తుమ్‌హారా నామ్ క్యా హై" అంతే!!

–ఓ ఆర్ కె. రావ్
(మద్రాసు)

---

అయిందనుకుంటాను. నీకన్నా కూడ దౌర్భాగ్యులయిన ఇతరులకు నీ సహాయ సహకారాలు అందించి, నీ బ్రతుక్కు కూడా ఒక అర్థం కల్పించి బ్రతకమంటున్నాను. నీవు నీవారితో కలిసి జీవించగలననుకుంటే నిరభ్యంతరంగా నీ ఇంటికి వెళ్ళు. లేదా అక్కడ నీవు బ్రతకలేననుకుంటే ఈ సంస్థ నీకు ఆశ్రయమిస్తుంది. నీకు నచ్చిన రీతిలో నీ మార్గాన్ని నీవు నిర్ణయించుకో" అంది దీప

దీప మాటలను విన్న నిర్మల ఆలోచనలో పడింది. 'తను ఇంటికి తిరిగివెళ్ళినా అత్త తనను ఆదరిస్తుందన్న నమ్మకంలేదు. అత్తను కాదని తనను ఆదరించేంత స్వతంత్రుడు కాదు తన భర్త. ఊవరికి తను ఎవరితోనో లేచిపోయిందనే ప్రచారం చేస్తారు. బొమ్మనేవారి దగ్గర పాకులాడ్డంకంటే నాకు చేతనయినంత, నేను చేయగలిగినంత సేవ ఈ అభాగ్యులయిన పిల్లలకే చేస్తాను. కొన్నాళ్ళ తరువాత నా ఉనికి నా భర్తకు తెలుపుతాను. అప్పటికయినా మారి నన్ను ఆదరిస్తేసరి లేనా నా జీవితం ఈ పిల్లల సేవకే అంకితం చేస్తాను' అని నిశ్చయించుకున్న నిర్మల తన అభిప్రాయం దీపకు చెప్పింది.

"నిర్మలా! నీ బ్రతుక్కి ఒక అర్థం కల్పించుకుంటూ, ఈ చిన్నారులముందు నీవు వెలిగించే ఈ చిన్న దీపమే నీకు, వారికి కొండంత వెలుగు కాగలదు" అంది ఆనందంగా దీప.

*